క్లుప్తంగా

విధుల్లో చేరిన ఎండీ

ఇల్లెందు: ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి ఎండీ జనరల్ ఫిజీషియన్‌ను నియమించారు. మంగళవారం డాక్టర్ ఏ.వెంకన్న బాధ్యతలు చేపట్టారు. ప్రతి మంగళ, గురువారం ఇల్లెందులో మిగిలిన రోజులు భద్రాచలంలో పని చేసేలా ఆయనను నియమించారు.

తాగునీటి కేంద్రం ఏర్పాటు అభినందనీయం

సుజాతనగర్: నిమ్మలగూడెం గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి గ్రామంలో మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జెడ్పీ సీఈఓ ఎం.విద్యాలత అన్నారు. నవభారత్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిమ్మలగూడెంలో ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటి కేంద్రాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంపీడీఓ వెంకటలక్ష్మి, సర్పంచ్ బండి రమేష్, ఎంపీటీసీ గణేష్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

వేజ్‌బోర్డ్ సమావేశంలో కీలకంగా వ్యవహరిస్తాం..

సింగరేణి(కొత్తగూడెం): ఈనెల 19న జరిగే వేజ్ బోర్డ్ సమావేశంలో బీఎంఎస్ తరఫున కీలకంగా వ్యవహరించి సాధ్యమైనంత వరకు నిర్ణయం వెలువరించేలా కృషి చేస్తామని బీఎంఎస్ జేబీసీసీఐ సభ్యుడు పి.మాధవనాయక్ వెల్లడించారు. కొత్తగూడెం ఏరియా వర్క్‌షాపులో యాకూబుద్దీన్ అధ్యక్షతన మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. కోలిండియా యాజమాన్యం మాదిరిగా సింగరేణి కూడా లాభాల వివరాలు వెల్లడించాలన్నారు. సంగం చందర్, రవి, సుంకర రాంచందర్, నర్సింహారావు, పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ఇల్లెందురూరల్: మండలంలోని వైటీసీలో శిక్షణ పొందుతున్న యువతకు ఐటీడీఏ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను ఏటీడీఓ రూపాదేవి మంగళవారం పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. ఐటీడీఏ ఆధ్వర్యంలో వైటీసీలో గ్రూప్ 4కు సంబంధించి శిక్షణ పొందుతున్న 95 మంది విద్యార్థులు ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. గ్రూప్స్‌లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఐటీడీఏ జేడీఎం హరికృష్ణ, అనసూర్య, వెంకట్ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

ఇల్లెందురూరల్: పోలారం పంచాయతీ బొంబాయితండా గ్రామంలో యువతకు సేవాలాల్ సేన మండల శాఖ అధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రమేష్ మంగళవారం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. సెలవుల్లో యువత సమయం వృథా చేయకుండా క్రీడల్లో సాధన చేసి రాణించాలనే లక్ష్యంతో సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ సహకారంతో యువతకు క్రీడా సామగ్రి అందజేస్తున్నట్లు చెప్పారు.

పీహెచ్‌సీలో సిబ్బంది కొరత

- ఇబ్బంది పడుతున్న ఉల్వనూరు గిరిజనులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

పాల్వంచరూరల్: నిరుపేదల వైద్యానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే దిక్కు. కానీ అక్కడ సకాలంలో వైద్యం అందక స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పలు సమస్యలతో సతమతమవుతోంది. సిబ్బంది కొరత, డాక్టర్లు లేక వైద్యం అందక ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. మండల పరిధి మారుమూల గిరిజన గ్రామం ఉల్వనూరులోని గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొత్తం ఐదు సబ్ సెంటర్లు, 38 హ్యాబిటేషన్లు కలిగి నిత్యం 50నుంచి 60 ఓపీ కలిగిన ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లకుగాను ఒక్కరు డాక్టర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. స్టాఫ్ నర్సులు ఇద్దరికి ఒక్కరు మాత్రమే ఉన్నారు. ఒకరు డిప్యూటేషన్‌పై వెళ్లారు. రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్ లేదు. ఉన్న సిబ్బంది కూడా ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో సమయపాలన పాటించకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

24 గంటలూ వైద్య సేవలు అందించాలి..

ఉల్వనూరు గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే అందుబాటులో ఉంటోంది. రాత్రిపూట వైద్య సేవలు అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారని 24 గంటలు వైద్యసేవలు అందించాలని స్థానికులు, సర్పంచ్... కలెక్టర్, డీఎంహెచ్‌లకు పలుమార్లు విన్నవించుకున్నారు. అయినా ఇంతవరకు అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న రోగులు..

వైద్యసిబ్బంది కొరతకు తోడు మధ్యాహ్నం తర్వాత ఆస్పత్రిని మూసివేయడంతో ఉల్వనూరు పీహెచ్‌సీ పరిధిలోని ప్రజలు మండల కేంద్రమైన పాల్వంచకు వెళ్లి ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఆర్థిక భారం అవుతున్నా తప్పడం లేదని గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోస్టులు భర్తీ చేయాలి



ఉల్వనూరు పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, డాక్టర్ కొరతతో ఒక్కపూట మాత్రమే వైద్యసేవలు అందిస్తున్నారు. దీంతో గిరిజనులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారు. వెంటనే ఆస్పత్రిలో వైద్యసిబ్బంది ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి.

– వాసం రుద్ర, సర్పంచ్, ఉల్వనూరు

24గంటలూ వైద్యం అందించాలి



వైద్య సిబ్బంది కొరతకు తోడు ఉన్న వైద్యసిబ్బంది స్థానికంగా ఉండక పోవడం వలన రాత్రి సమయంలో వైద్యసేవలు అందడం లేదు. గిరిజన ప్రాంతం కాబట్టి ఆస్పత్రిలో 24 గంటలు వైద్యసేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి.

– సురేష్, లక్ష్మీదేవిపల్లి

ప్రతిపాదనలు పంపించాం



ఉల్వనూరు పీహెచ్‌సీలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం 24 గంటలు సేవలు అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాము. ఖాళీగా ఉన్న పోస్టులను తర్వలోనే భర్తీ చేస్తాం. అంబులెన్స్ సౌకర్యం కూడా అందుబాటులోకి వస్తుంది.

– శిరీష, జిల్లా వైద్యాధికారి

ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వీడాలి


ఏఓతో మాట్లాడుతున్న రాంబాబు

పాల్వంచ: రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు నిమ్మల రాంబాబు అన్నారు. మంగళవారం దంతెలబోర, బంద్రుగొండ కల్లాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రాంబాబు వ్యవసాయ శాఖ ఏఓ సత్యంతో మాట్లాడారు. 20 రోజులుగా రైతుల ధాన్యం కల్లాల్లో ఆరబోసి కాంటా కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వర్షాలకు తడిసి, మొలకెత్తుతున్నాయన్నారు. అనంతరం సొసైటీ, రెవెన్యూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు బస్తాలు సరఫరా చేసి, కాంటా నిర్వహించి, షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు యన్నం నాగిరెడ్డి, సాయి, వెంకన్న, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

కొత్తగూడెంటౌన్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఫోరం రాష్ట్ర గౌరవ చైర్మన్ శ్రావణబోయిన నర్సయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరిస్తోందని, వారి త్యాగాలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు అందించాలని పేర్కొన్నారు. లేదంటే ఉద్యమబాట తప్పదన్నారు.

కార్యక్రమంలో ఎం.వలీబాబా, అల్లి భాస్కర్ రావు, కూచన కృష్ణారావు, కై కెల్లి సైమన్, ఎడ్ల ఎలియా, సప్దార్‌బేగ్, మౌలానా, దేవులపల్లి రమణమూర్తి, అలీముద్దీన్, మాతంగి లింగయ్య, దూళిపాల మురళీధర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న టీటీడబ్ల్యూఆర్ డిగ్రీ కళాశాలలో పార్ట్ టైమ్ గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తు చేసుకోవాలని కొత్తగూడెంలోని గురుకుల కళాశాల అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఆయా సబ్జెక్టులలో బోధించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. పీజీ, సెట్/నెట్ /పీహెచ్‌డీ కలిగి కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగిన అభ్యర్థులు 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

సన్మానం

సింగరేణి(కొత్తగూడెం): ప్రభుత్వం నుంచి ఇటీవల శ్రమశక్తి అవార్డు అందుకున్న కాపు కృష్ణను మంగళవారం జీకే ఓసీ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు సురేష్, నాగరాజు, మురాద్, రాంసింగ్, గోపు కుమార్, రాజమల్లు, ప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్, హైదర్, అశోక్, సూర్యనారాయణ, ఎస్.వీ.రావు, అనిల్, చందర్, లింగాల జోసఫ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

సుజాతనగర్: రైతులకు ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సుజాతనగర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటలక్ష్మి, ఏఓ నర్మద, ఎంపీటీసీలు గణేష్, పి.శోభారాణి, బత్తుల మానస, లావుడ్యా సత్యనారాయణ, గాజుల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులకు త్వరలో పట్టాలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందురూరల్: పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేసేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మంగళవారం బొజ్జాయిగూడెం గ్రామంలో ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్‌ఎస్ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం మండల శాఖ అధ్యక్షుడు శీలం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు క్షేత్రస్థాయిలో దరఖాస్తులు స్వీకరించి, వాటిని పరిశీలించి మండల, డివిజన్, జిల్లా కమిటీల ఆమోదం మేరకు పట్టాలు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇల్లెందు నియోజకవర్గంలో పంట చేలకు గోదావరి జలాలు మళ్లించాలనే ఆకాంక్షతో తాను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానని స్పందించిన ఆయన సర్వే చేయించి రూ.3,320 కోట్ల వ్యయంతో టెండర్లు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తగా 76వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అంతకు ముందు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీతో బొజ్జాయిగూడెంకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు దిండిగల రాజేందర్, బానోత్ హరిసింగ్‌నాయక్, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, జెడ్పీటీసీ వాంకుడోత్ ఉమాదేవి, వైస్‌ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ మెట్టెల కృష్ణ, వైస్ చైర్మన్ బండారు శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ భావ్‌సింగ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, బండారు వెంకన్న, తాండ్ర నాగరాజు, బండారు నాగేశ్వరరావు, రెంటాల సద, ఆళ్ల నాగేశ్వరరావు, వల్లాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సదస్సును జయప్రదం చేయండి


మాట్లాడుతున్న ముక్తి సత్యం

ఇల్లెందు: ఈ నెల 21న విశాఖపట్నంలో జరగనున్న ఎన్డీ అనుబంధ ఆదివాసీ సదస్సును విజయవంతం చేయాలని ఎన్డీ జిల్లా నాయకులు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం పార్టీ శ్రేణులను కోరారు. మంగళవారం ఇల్లెందులోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. భూమి, అడివి, సంపదపైన ఆదివాసీలకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ఆదివాసీల అస్థిత్వాన్ని నేటి పాలకులు దెబ్బతీయాలని చూస్తున్నారని వాపోయారు. కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేలా చట్టాలను రూపొందించి అమలు చేస్తున్నారని తెలిపారు. పర్యావరణ చట్టాలను నీరుగార్చి విశాలమైన భూములను, సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే నూతన అటవీ సంరక్షణ చట్ట నియమాలు తీసుకొచ్చారని విమర్శించారు. ఈ చట్టాలు మరింత ప్రమాదకరంగా మారతాయని వీటికి వ్యతిరేకంగా జీవించే హక్కు కోసం పోరాడాలని కోరారు. కార్యక్రమంలో సూర్నబాక నాగేశ్వరరావు, పూనెం రంగయ్య, కల్తీ మల్లయ్య, కల్తీ వెంకటేశ్వర్లు, కల్తీ నర్సింహారావు, పెనక సూర్యం, జబ్బ రుక్మిణి, విజయలక్ష్మి, ఈసాల వెంకటమ్మ, వజ్జ భూలక్ష్మి, బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీని అధికారంలోకి తీసుకొస్తాం..


మాట్లాడుతున్న కామేష్

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ ఉద్యమ సమయాన మద్దతు తెలిపిన మొదటి పార్టీ బీఎస్పీ అని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ సభతో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి తెలంగాణలో ఎన్నికల శంఖారావాన్ని పూరించినట్లు చెప్పారు. మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించడం ద్వారా యావత్ తెలంగాణలోని బీఎస్పీ శ్రేణులకు నూతనోత్సాహాన్ని నింపినట్లయిందన్నారు. ఈ మేరకు తెలంగాణలో బీఎస్పీ జెండా ఎగరవేసి తీరుతామని దీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు గంధం మల్లికార్జునరావు, సాయి, మాలోత్ వీరునాయక్, తాటిపాముల హరికృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి

ఇల్లెందు: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని సీపీఐ, ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. మంగళవారం ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన చేసి డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నేతలు శంకర్, బంధం నాగయ్య మాట్లాడుతూ.. గతంలో 18 రోజులుగా సమ్మె చేయగా అంగీకరించిన డిమాండ్లను తక్షణమే యాజమాన్యం పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 22 అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను 1990 ప్రకారం పర్మనెంట్ చేయాలని, హైపవర్ కమిటీ వేతనాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఉడత ఐలయ్య, గుగులోతు కృష్ణ, శంషుద్దీన్, రవిశంకర్, సుమన్, లింగన్న, కౌన్సిలర్ రవీందర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శాంతి

చుంచుపల్లి: మండలంలోని విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీలో ఎస్ఎఫ్‌సీ గ్రాంట్ ద్వారా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ బాదావత్ శాంతి మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ బానోత్ గోవిందు, ఏఈ నాగేందర్, ఎంపీఓ సత్యనారాయణ, ఉప సర్పంచ్ వనమా లక్ష్మి, వార్డు మెంబర్ పున్నమ్మ, జకరయ్య, నరసింహ, రవి, మధు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల విజయకేతనం


అభినందిస్తున్న న్యూ చైతన్య అధ్యాపకులు

పాల్వంచ: ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. పాల్వంచకు చెందిన మేదరమెట్ల శ్రీనివాసరావు, హిమబిందుల కుమార్తె ఎం.సహస్ర హైదరాబాద్ ప్రగతి నగర్‌లోని ఆవిష్కర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో సెకండ్ ర్యాంక్ సాధించింది.

సత్తా చాటిన కేఎల్‌ఆర్ విద్యార్థులు..

ద్వితీయ ఎంపీసీలో ఊహశ్రీ 943/1000, బైపీసీలో కె.లక్ష్మీశ్రీలేఖ 967, ఎంపీహెచ్‌డబ్ల్యూలో బి.సింధు 969, ఎంఎల్‌టీలో త్రివేణి 919, సీఎస్‌ఈలో టీ.వెంకటేశ్ 939 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎం.ప్రసన్న 427/470, సీఈసీలో బి.గణేశ్ 441, ఎంపీహెచ్‌డబ్ల్యూలో కె.సాయి మీనాక్షి 460, ఎంఎల్‌టీలో జోష్న 475, సీఎస్‌ఈలో జె.జగదీశ్ 452 మార్కులు సాధించారు.

న్యూ చైతన్య విద్యార్థుల ప్రతిభ..

ప్రథమ ఎంపీసీలో ఎ.సాయిప్రణవ్ 462/470 రాష్ట్ర స్థాయి 6వ ర్యాంక్, మండల ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. సీహెచ్ మమతశ్రీ 459, ఎస్.గౌతమ్ 456, వైఎస్.సాయిపూజిత 440, బైపీసీలో జి.ఇందుప్రియ 403/440, ఎస్‌కే.నస్రీన్ 403 మార్కులు సాధించారు. ద్వితీయ ఎంపీసీలో కె.శరణ్య 977, ఎం.సాయి వెంకట్ 975, ఎస్.నాగేశ్వరి 974, బైపీసీలో పి.ఇందు 966, సీఈసీలో విజయ్ 923 మార్కులు సాధించారు.

సాధన కాలేజీ విద్యార్థుల విజయదుందుభి..


ఎం.నరేంద్ర, ఎంపీసీ (979)


ఎస్కే బిల్‌షా బైపీసీ (975)

జూలూరుపాడు: ద్వితీయ ఎంపీసీలో మద్దిశెట్టి నరేంద్ర 979/1000, ఎస్కే బిల్‌షా అనే బైపీసీలో975/1000 సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఫలితాల్లో మామిడిశెట్టి అంజలి ఎంపీసీలో 411/470 సాధించింది. విద్యార్థులకు కళాశాల ప్రిన్స్‌పాల్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

మెరిసిన కేజీబీవీ విద్యార్థినులు

జూలూరుపాడు కేజీబీవీ జూనియర్ కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. సెకండ్ ఇయర్‌లో మందా భూమిక, కొల్లి శ్రావణిలకు బైపీసీలో 952 మార్కులు సాధించారు. ద్వితీయంలో గుంపిడి సంధ్య ఎంపీసీలో 904 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరం ఎస్.విజ్ఞశ్రీ ఎంపీసీలో 418 మార్కులు సాధించింది.

జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

కొత్తగూడెంఅర్బన్: ఇంటర్మీడియట్ ఫలితాలలో కొత్తగూడెం పట్టణ పరిధి రామవరంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజవకేతనం ఎగురవేశారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో కె.తేజశ్వనీ 465, జె.ఫణీపూజిత 464, ఏ.సాయిరీషిత 464, కె.హిమాకర్ 464/470 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో కె.ధనున్య 976, డి.సాయికుమార్ 976, బైపీసీలో కె.సంధ్యారాణి 976/1000 మార్కులు వచ్చాయి.

కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం..


విద్యార్థులను అభినందిస్తున్న కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ కోటేశ్వరరావు

కొత్తగూడెంరూరల్: ఇంటర్ ఫలితాలలో కొత్తగూడెం కృష్ణవేణి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో హర్షవర్ధన్ 466, త్రిషిక 466, చందనప్రియ 466, సంజయ్ తరుణ్ 465, ఈశ్వర్ 465, విందు 464, ఎండీ మహెక్ తబస్సుమ్ 464, వైష్ణవి 464, దేవిప్రియ 464, అనురాధ యాదవ్ 464 మార్కులు వచ్చాయి. బైపీసీలో ఉమశ్రీ, ఫర్హర్, అజీన్, సాయికిరణ్, సాత్విక్ 434 మార్కులు సాధించారు. ఎంఈసీలో నిషికా అగర్వాల్ 470, మిథాలిశర్మ 465/500 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో వైష్ణవి 987, మేఘశ్రీ 986, షబానా 984, యశశ్వి 983, శ్రీనిధి 983, మనోహర్‌రెడ్డి 983, అఖిల్ 983, ధరణి 982, యశ్విత 980 మార్కులు సాధించారు. బైపీసీలో లీనాభార్గవి 987, షాహినా 980 మార్కులు సాధించారు. ఎంఈసీలో భావన 981 మార్కులు సాధించారు. విద్యార్థులను డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి జగదీస్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వీరన్న అభినందించారు.

ఇంటర్‌లో సిద్దార్థ కళాశాల విజయకేతనం

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో మేడిపల్లి మంజుల 481, కొమ్ము వెంకటలక్ష్మి 477, బాదవత్ కిరణ్ 483, మార్కులు సాధించారు. ద్వితీయలో చావ గోపీకృష్ణ 962, లావుడ్యా ప్రభలిక 963, నూకల స్వరాంజలి 963 మార్కులు సాధించారు.

నలందా కాలేజీకి టాప్ మార్కులు...


విద్యార్థులతో నలందా విద్యా సంస్థల చైర్మన్ ఎంవీ చౌదరి

ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాలలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీ నలందా జూనియర్ కాలేజీ స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించటంతోపాటు జిల్లాలో టాప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎమ్‌వీ చౌదరి, సీఈఓ ఎమ్.చైతన్య కృష్ణ అభినందించారు.

గురుకుల విద్యార్థుల సత్తా..


సీహెచ్. సందీప్, సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీ


ఎ.అరవింద్, కిన్నెరసాని గురుకులం


ధరావత్ రేవంత్, కిన్నెరసాని గురుకులం

పాల్వంచ: లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ద్వితీయ విద్యార్థులు 64మందికి 54 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 64మందికి 5 2మంది ఉత్తీర్ణులయ్యారు. చింతిరాల సందీప్‌కు 976 మార్కులు సాధించాడు. కిన్నెరసాని గిరిజన గురుకుల కళాశాలలో 86 మందికి 67మంది ఉత్తీర్ణులయ్యారు. ఎ.అరవింద్‌కు 973, ధరావత్ రేవంత్‌కు 956 మార్కులు సాధించారు.

ఇల్లెందు: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఎస్‌కే సానియా కౌసర్ 982, యాస్మిన్ ఓఏ గ్రూపులో 980, కె.నాగరాజు ఎంటీలో 904/1000 మార్కులు సాధించారు. సుదిమళ్ల గిరిజన బాలికల గురుకులం విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. మైనార్టీ గురుకులంలో ఎస్‌కే సోహైల్ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 907/1000 మార్కులు సాధించాడు.


బి. రమ్య (978) గిరిజన గురుకులం


నాగభవ్యశ్రీ సాహితీ కాలేజ్


జుబేదా కౌసర్ సాహితీ కాలేజ్

సాహితీ కాలేజీ విజయభేరి...

ప్రథమ ఎంపీసీలో ఐతా నాగ భవ్యశ్రీ 467 మార్కులు సాధించి స్టేట్ 2వ ర్యాంకు సాధించింది. ప్రథమ బైపీసీలో జుబేదా కౌసర్ 435 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు సాధించింది. సీఈసీలో పాయల్ రాజ్‌పుత్ రోహిత్ 466 మార్కులు సాధించి డివిజన్ ఫస్టు ర్యాంకు సాధించాడు. ద్వితీయ బైపీసీలో 990 మార్కులతో ధనాల శృతి స్టేట్ 5వ ర్యాంకు సాధించింది. ఎంపీసీలో నమ్రా జోహ్రా, నామా దివ్య 989/1000 మార్కులతో జిల్లా ఫస్ట్ ర్యాంకులు సాధించారు. ఎంఈసీలో 979/1000 మార్కులతో అంచల్ లాహోటీ జిల్లా ఫస్టు ర్యాంకు సాధించాడు.

శ్రీ చైతన్య జూనియర్ కళాశాల హవా..

ద్వితీయ ఎంపీసీలో 981 మార్కులతో ఎండీ ఫటాసరోస్ స్టేట్ ర్యాంకు సాధించారు. బైపీసీలో టి.భవ్యశ్రీ 983, సీఈసీలో ఎండీ సోనియా 955 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు.

సత్తా చాటిన ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు


ఎం. అభినయ


తేజావత్ నవ్య


ఇస్లావత్ ప్రదీప్


సాయి కృష్ణ


పావని


సయ్యద్ నెఫ్రోన్

టేకులపల్లి: ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ 75 శాతం, ప్రథమ సంవత్సరంలో 49 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఎంపీసీ లో మేకల అభినయ 955 మార్కులు సాధించింది. ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు సన్మానించారు.

అటెన్షన్ ప్లీజ్

వేలాడుతున్న విద్యుత్ తీగలు



పాల్వంచ మండలం పాండురంగాపురంలోని ఎస్సీ కాలనీ వద్ద 33కేవీ విద్యుత్ లైన్ తీగలు చేతికి అందే ఎత్తులో కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. పలుమార్లు విద్యుత్‌శాఖ అధికారులకు, గ్రీవెన్స్ డేలో కలెక్టర్‌కు విషయాన్ని తెలియజేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - పాల్వంచరూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : రవీందర్, రూరల్ ఏఈ, విద్యుత్‌శాఖ
సెల్ నెంబర్: 9440811564